



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com






సంపుటి : 17 సంచిక : 192 | 20-08-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


# రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి

- ఉపరాష్ట్రపతి ఎన్నికలు మరోసారి దేశ దృష్టిని ఆకర్షిస్తున్నాయి
- ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్ : అక్షరకలం ప్రతినిధి

భారతీయ రాజకీయాల్లో ఉపరాష్ట్రపతి ఎన్నికలు మరోసారి దేశ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈసారి పోటీలో తెలుగు రాష్ట్రాల గౌరవం నిలబెట్టే అవకాశం లభించిందని ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన, సెప్టెంబర్ 9న జరగనున్న ఎన్నికల్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల పార్టీలు అన్ని మద్దతు ఇవ్వాలని కోరారు. "పీవీ నరసింహారావు తర్వాత ఇంతటి గౌరవనీయమైన స్థానం ఒక తెలుగు వ్యక్తికి దక్కడం ప్రతి తెలుగు వాడికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి ఒక వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేకుండా న్యాయ నిపుణుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి తీసుకున్న చర్య అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంలో సీఎం రేవంత్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కమ్యూనిస్ట్ పార్టీలు, అలాగే ఉభయ రాష్ట్రాల బీజేపీ ఎంపీలు సహా అందరు నాయకులకు విజ్ఞప్తి చేశారు. "ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. గతంలో పీవీ నరసింహారావు ప్రధానిగా పోటీ చేసినప్పుడు ఎన్టీఆర్ ఆయనకు మద్దతు ఇచ్చి రాజకీయ పరిణతిని చూపారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే, ఎన్‌డిఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సి.పి. రాధాకృష్ణన్‌ను ఇప్పటికే ఖరారు చేసింది.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

### ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు

వివరాలు 2లో..

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు.

## కలచివేస్తున్న వరుస ఘటనలు

### నగరంలో శాంతిభద్రతలపై కెటిఆర్ ఆందోళన



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు పెద్ద సంఘటనలు చోటు-చేసుకోవడం పట్ల ధ్వజమెత్తారు. పగటిపూట నగరంలోని జ్యువెలరీ షాపులో గన్‌పాయింట్ దోపిడీ జరగడం, కూకట్‌పల్లిలో 12 ఏండ్ల బాలికను దారుణంగా హత్య చేయడం ప్రజలలో భయాందోళనలు కలిగించాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా భద్రతకు ముప్పు పొంచి ఉందని.. శాంతిభద్రతలపై ప్రభుత్వం కనీస దృష్టి సారించడం లేదంటూ మండిపడ్డారు. సమర్థవంతమైన తెలంగాణ పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజలకు భద్రత కావాలి కానీ భయం కాదన్నారు.

## నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

### కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు

హైదరాబాద్,

నగరంలో రెండు రోజుల వ్యవధిలో వరస విద్యుత్ ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అయ్యింది. రామంతపూర్, పాత బస్తీలోని బండ్లగూడలో విద్యుత్ ప్రమాదాల కారణంగా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల ప్రకారం.. మంగళవారం పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు కరెంటు స్తంభాలకు ఏర్పాటు-చేసిన కేబుల్ వైర్లను, సెటప్ బాక్స్ లను తొలగించారు. వీటితోపాటు తీగలకు అ డ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా కరెంటు- స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగిస్తున్నామని డిఇ లింగయ్య గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో ఎడిఇ విజయ్ కుమార్ రెడ్డి, ఎఇ హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

### పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన

వివరాలు 2లో..

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు.

## ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

వివరాలు 2లో..






# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

## ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు– ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు– ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

## పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు– కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు– ఆవరణలో ఆందోళనకు దిగారు తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు– ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్ ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు. మంగళవారం జీరో అవర్ లో దీనిపై ప్రశ్నించనున్నట్లు– చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరి యా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు– ఆరోపించారు.

# హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

## వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

## హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ –టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఊరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఊరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఊరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది. ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

# మద్యంమత్తులో ఆటో డ్రైవర్ దురాగతం

## తనిఖీ చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన డ్రైవర్

**ముంబై, అక్షరకలం ప్రతినిధి**

మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగు చూసింది. మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ డ్యూటీలో ఉన్న మహిళా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దాదాపు 120 మీటర్లు ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటన సతారా జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. సతారా నగరంలోని ఓ కూడలి వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ ఆటోని డ్యూటీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ భాగ్యశ్రీ జాదవ్ ఆపింది. అయితే, ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఫైన్ తప్పించుకునేందుకు ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో సదరు మహిళా కానిస్టేబుల్ ఆటోకు అడ్డుపడింది. అయినా లెక్కచేయ కుండా డ్రైవర్ ఆమెను ఢీకొట్టి అలాగే ఈడ్చుకుంటూ వెళ్లాడు. అప్రమత్తమైన స్థానికులు ఆటోను వెంబడించి ఆపారు. అనంతరం డ్రైవర్‌ను పట్టు–కుని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలైనట్లు– తెలిసింది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్‌ను దేవరాజ్ కాలేగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన దృష్యాలు వైరల్ అవుతున్నాయి.

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

## ఒంటరి బాలికను హత్య చేసిన దుండుగుల

**హైదరాబాద్,**

కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ–న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు–ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు– అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు– సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు

## ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,**



ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో





ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ సి. హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్‌ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు–కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్తు÷నై వారిచే ఏర్పాటు– చేసిన ప్రత్యేక కమిటీ– విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ–లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ–లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు– మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్‌ఓ మల్సూర్‌లు అందచేశారు.






# కేంద్రం యూరియా రాజకీయం !

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల



అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే. ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు– చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది.

ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ –టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

### ఆరువేల విద్యార్థి వీసాల రద్దు

**వాషింగ్టన్,**

సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు– పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు– సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం రద్దైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు– తెలిపారు. వీపాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

### కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత

**కాంగో,**

ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు–దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు– వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు– సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు– నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

### ఇద్దరు సిక్కుల ఊచకోత

**లండన్,**

బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు– తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి

### పాపికొండల విహారయాత్రకు అధికారుల బ్రేక్

### వాగులు,వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**విజయవాడ,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్రను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శబరి, గోదావరితోపాటు– దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామచంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతాల్లోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పో–టె–త్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందించింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పరిస్థితి ఉధృతంగా ఉంది. దీంతో మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ఇన్ ఎ÷–లో, ఔట్ ఎ÷–లో 3.25 లక్షల క్యూసెక్కులగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరింది. అందులోభాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశాయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు– అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు– వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింటైన్ చేస్తున్నట్లు– అధికారులు స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశయానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు–.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ ఎ÷–లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. ఇన్ ఎ÷–లో 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఎ÷–లో 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 0. 8608 టీ–ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. స్పిల్ వే వద్ద 31.680 మీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310మీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సమీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు– అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మంత్రాలయం ఆలయం సమీపంలోని గంగమ్మ గుడి మెట్ల మీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు– చేశారు.



## మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ

**ముంబయి,**

17–18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమిలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పూర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

## గోపాల్ పురం వద్ద తీరం దాటిన వాయుగుండం

ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ వర్షాలు

విశాఖపట్నం వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటింది. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు– విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు– అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 35–45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు– వాతావరణ కేంద్రం వెల్లడించింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రైతుల ఆత్మఘోష.. తెలిసేదెప్పుడు?

**'నీళ్లు-నిధులు-నియామకాలు' అనే నినాదం పునాదిగానే తెలంగాణ ఉద్యమం ఉద్భవించింది. ఈ మూడింటి విషయమై ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నదని గుర్తించిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమానికి నడుం కట్టారు. ఈ క్రమంలోనే అరువై ఏండ్ల కల ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ సాకారమైంది. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం లాంటి బృహత్తరమైన ప్రాజెక్టును నిర్మించుకొని మన నీళ్లను మనం మలుపుకొన్నాం. కానీ తెలంగాణలో అధికారం మళ్లీ పరాయి ప్రతీపశక్తుల అధీనంలోకి వెళ్లింది. మళ్లీ నీళ్ల లొల్లి షురువైంది. కాళేశ్వరంపై కుట్రలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే నీళ్ల వాస్తవాలపై వరుస వ్యాసాలు నేటి నుంచి మీ కోసం..దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సుమారు 25 ఏండ్ల తర్వాత నియమించిన ఇండియన్ ఇరిగేషన్ రెండవ కమిషన్ తమ రిపోర్టును 1972లో కేంద్ర ప్రభుత్వానికి అందించింది. అంటే, ఇది జరిగి యాభై ఏండ్లు దాటింది.**

ఈ అర్ధ శతాబ్దిలో సాగునీటిరంగం ఎన్నో కొత్త సవాళ్లను ఎదుర్కొన్నది. ప్రాజెక్టుల నిర్మాణంలో బెనిఫిట్–కాస్ట్ రేషియో (పెట్టుబడి విలువ–ప్రయోజనాల నిష్పత్తి) 1:1 కరువు ప్రాంతాల్లో ఉండాలని, ఇతర ప్రాంతాల్లో 1:1.5 ఉండాలని రెండవ కమిషన్ సూచించింది. ప్రభుత్వాలు ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టినా ప్రయోజనాలను అధికంగా ఆశించడంలో తప్పు లేదు. కానీ పర్యావరణంలో వచ్చిన మార్పులు ముఖ్యంగా గ్లోబల్ వార్మింగ్ వల్ల, వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా గతంలో రూపొందించుకున్న దేశ జల నియమాల్లో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. దేశంలో 140 మిలియన్ల హెక్టార్లలో సాగునీటి వసతి కల్పించగా దీనిలో 79 మిలియన్ హెక్టార్లకు మాత్రమే సాగునీరందుతున్నది. దీనిలో ఉపరితల నదీ, వర్షాధార జలాల ద్వారా సాగవుతున్నది 30 నుంచి 40 శాతం మాత్రమే. సుమారు 55 నుంచి 60 శాతం భూగర్భ జలాలపైనే ఆధారపడి సాగవుతున్నది.సాగునీటి వసతి ఏనాడో కల్పించినా నీరందని గ్యాప్ ఆయకట్టు విషయంలో గానీ, సముద్రం పాలవుతున్న గంగా, బ్రహ్మపుత్రా, సింధూ, గోదావరి, మహానది తదితర నదుల జలాల కొత్త ఆయకట్టు కల్పన, గ్యాప్ ఆయకట్టుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విషయంలో భారత పాలకులకు స్పష్టమైన జల విధానమేదీ లేదనేది స్పష్టం. దేశవ్యాప్తంగా 30 నదీజలాల అనుసంధాన ప్రాజెక్టులను 5.6 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించాలని 1980లోనే ప్రణాళికలు సిద్ధం చేసినా (2002 రూపాయి విలువతో) ప్రస్తుత అంచనా వ్యయం 22 లక్షల కోట్లకు చేరింది. ఈ 30 ప్రాజెక్టులలో ఇప్పటికి మొదలైన ఒకే ఒక్క ప్రాజెక్టు బుందేల్‌ఖండ్‌లోని కెన్–బెట్వా ప్రాజెక్టు.రాష్ట్రంలో గతంలో నిర్మించిన 7 భారీ ప్రాజెక్టుల (నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, జూరాల, రాజోలిబండ, కడెం, మూసీ) కింద 21.30 లక్షల ఎకరాలకు సాగునీటి వసతిని కల్పించినా సుమారు 10 నుంచి 15 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరందుతున్నది. మిగులు జలాలపై ఆధారపడిన శ్రీశైలం ఎడమ కాల్వ కింద కూడా సగానికన్న తక్కువ ఆయకట్టుకే సాగునీరందుతున్నది. అధికారిక గణాంకాల ప్రకారమే పై 7 భారీ ప్రాజెక్టుల కింద 35.4 శాతం గ్యాప్ ఆయకట్టు ఉన్నది. మైనర్ ప్రాజెక్టులు, చెరువులు, కుంటల కింద మరో 10 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టు ఉండేది. గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకం అమలుతో ఇది చాలావరకు తగ్గింది.భారీ, మధ్యతరహా, మైనర్ ప్రాజెక్టుల కింది గ్యాప్ ఆయకట్టు తగ్గించడానికి, కింద గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల పరిధిలో 18.75 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం (నిజాంసాగర్, శ్రీరాంసాగర్ రెండు దశలు, వరదకాల్వ, అప్పర్ మానేరు మొదలైనవి) అప్పటి సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భగీరథ ప్రయత్నమే మొదలుపెట్టారు. ప్రతిపక్ష కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఒకప్పటి ఉద్యమ సహచరులు పిడికెడు మంది కేసీఆర్ ప్రయత్నాలకు ఆది నుంచి అడ్డు తగులుతూనే ఉన్నారు. వీరి వాదనల్లో ప్రధానమైనది కాళేశ్వరం ప్రాజెక్టుకు కాస్ట్–బెనిఫిట్ రేషియో సరిగా లేదని!1972లో ఇండియన్ ఇరిగేషన్ రెండవ కమిషన్ నివేదిక ఇచ్చేనాటికి వివిధ దశల ఎత్తిపోతల పథకాల గురించి, నదుల అనుసంధానం గురించి, ఒకే రాష్ట్రంలోని వివిధ ఉపనదుల మధ్య అనుసంధానం గురించి పెద్దగా చర్చగానీ, అవసరం గానీ, అవగాహన కానీ లేనే లేదు. ఆ కమిషన్ పెట్టిన బెనిఫిట్– కాస్ట్ (బీసీ)



రేషియో కనీసం 1:1 ఉండాలి. ప్రపంచంలోని ఏ దేశ సాగునీటి విధానంలో కూడా తప్పనిసరిగా బీసీ రేషియో 1:1 ఉండాలనే నిబంధన ఏదీ లేదు. బ్రిటిష్ ప్రభుత్వం 1901లో నియమించిన తొలి ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ నివేదికలో కూడా 1:1 బీసీ రేషియో గురించి లేదు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కలిగే అన్నిరకాల ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, సాంఘిక, పర్యావరణ, ప్రజారోగ్య దీర్ఘకాల ప్రయోజనాలను సరిగ్గా, శాస్త్రీయంగా అంచనా వేయగలిగితే ఏ ఎత్తిపోతల ప్రాజెక్టుకైనా బీసీ రేషియో 1:1 కన్న ఎన్నో రెట్లు ఎక్కువగానే ఉంటుంది. ఈ కాలం చెల్లిన విధానాలను పట్టుకొని ఒకరిద్దరు ఐఏఎస్ మేధావులతో పాటు పైన తెలిపిన వారంతా కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం కక్కుతున్నారు. ప్రజల మనసులను కలుషితం చేస్తున్నారు. కేంద్ర జల సంఘం ప్రమాణాలను బట్టి ఎంత పండుతుంది, త్రాగునీరు, పరిశ్రమలకందించే నీటి అమ్మకాలు, నదీజలాల్లో రవాణా టూరిజం ద్వారా, చేపల పెంపకం ద్వారా సమకూరే ప్రత్యక్ష ఆదాయాలను మాత్రమే లెక్కించి కాళేశ్వరం 1:1 రేషియో లేదని కాగ్ నివేదిక తెలిపింది. గణాంకాలు తప్ప ప్రకృతి, పర్యావరణం, జీవావరణం, మానవ సంబంధాలు, పల్లెల్లో ఛిద్రమైన జీవితాలు, మన గోస గానీ, నీటి వల్ల, వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు గానీ కాగ్ అధికారులకు, ఢిల్లీలో ఏసీ గదుల్లో క్యాలిక్యులేటర్స్‌తో కాలం గడిపే జలసంఘం ఇంజినీర్లకు అర్థమవుతాయా? సాగునీరందక, బావులు, బోర్లు ఎండి, కొత్త బోర్ల కోసం చేసిన అప్పులు తీర్చక బలవన్మరణాలకు పాల్పడిన వేలాది తెలంగాణ రైతుల ఆత్మఘోష ఏనాటికైనా కేంద్ర జలసంఘ, కాగ్ పెద్దలకు తెలిసి వస్తుందా?

# కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

## రెస్టారెంట్ ఉండాలనే నిబంధన సడలింపు

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు– చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడించారు. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటు–ందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటు–ందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

# మహిళాభ్యున్నతికి స్త్రీశక్తి ఊతం

## ఉచితబస్సుతో మహిళల్లో ఆనందం

## దీనిని కూడా ఓర్వలేని వ్యక్తి జగన్

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**అమరావతి,**

రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మహిళలు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లగలుగుతున్నారని అన్నారు. అమరావతిలో జరిగిన మీడియాతో మాట్లాడుతూ, రోజుకు 25 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సేవలు వినియోగించుకుంటు న్నారని అన్నారు. మహిళలు ఈ పథకం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం విజయాన్ని చూసి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు కడుపు మంటతో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని మహిళలందరినీ సమాన దృష్టితో చూస్తూ కూటమి ప్రభుత్వం ఫ్రీ బస్ సదుపాయం కల్పిస్తోంది. వ్యాపారం చేసుకునేవారు, చిరుద్యోగులకు నెలకు 2 నుంచి మూడు వేలు మిగులుతుంది. మహిళలతో పాటు– ట్రాన్స్ జెండర్‌లకు కూడా అవకాశం కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడి–కై–నా.. ఎన్ని సార్లయినా ఫ్రీ బస్ సౌకర్యం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ విజయం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇష్టమొచ్చిన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. భరతమాత అంటే కూడా గౌరవం లేని వ్యక్తి జగన్. సీఎంగా పనిచేసి కూడా కనీసం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేయలేదు. తల్లినీ, చెల్లినీ కోర్టు మెట్లెక్కించాడు. ఇలాంటి వ్యక్తి మీడియా ముందుకు వచ్చి దారుణంగా లింకులు లేకుండా మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో పింఛన్ 250 రూపాయలు పెంచడానికి సంవత్సరం పట్టింది. వెయ్యి రూపాయలు పెంచడానికి 5 ఏళ్ళు పట్టింది. ఇంట గెలవలేదు.. రచ్చ గెలవలేదు. మీకు ప్రతిపక్షహదా ఇవ్వలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీపై ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఇది చూసి జగన్‌కు అసహనం కలుగుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అర్థం చేసుకోవాలి. ప్రజలపై అక్కసుతో మాట్లాడితే, ఇప్పటికి ఉన్న 11 స్థానాలే కాదు, అవి కూడా పోతాయి అంటూ హెచ్చరించారు. అలాగే మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలపై కూడా మంత్రి సంధ్యారాణి స్పందించారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదన్నారు. జబర్దస్త్ వ్యవహార శైలిని ఇప్పటి–కైనా మార్చుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే, తిరుమల కొండపై ఫ్రీ బస్ సౌకర్యం కల్పించకపోవడానికి గల కారణాన్ని మంత్రి సంధ్యారాణి వివరించారు.

# ఢిల్లీలో బిజీగా మంతరి లోకేశ్

## కేంద్రమంత్రులతో వరుస భేటీలు

## ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు వినతి

## బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం





## వివిధ రోడ్డు ప్రాజెక్టులపై నితిన్ గడ్కరీతో చర్చలు

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ– అయ్యారు. విదేశాంగమంత్రి జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం–2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు – మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు – మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు– రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ – అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ – గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ – 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ÷–లపై ఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్‌ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ–, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు – ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ–గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు – ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు – చెన్నయ్ రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ– కోసం కుప్పం–హోసూరు – బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ–(కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేందప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ– కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ –టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.







అక్షరకలం
తెలుగు దినపత్రిక

## స్పోర్ట్స్



# టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

### ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి

గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు.ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది.



రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు. చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్దూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేదు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు. హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉన్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.



# ఆసియా కప్‌లో భారత్‌ను ఓడిస్తాం

### పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2025 ఆసియా కప్ కోసం 17 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ సందర్భంగా కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకుంది. జట్టు ఎంపికలో ఆశ్చర్యకరంగా బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి ప్రముఖ ఆటగాళ్లను సెలెక్టర్లు పక్కన పెట్టారు. పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్ ఈ జట్టు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టును ఓడించే సామర్థ్యం కలిగి ఉందని ధీమాగా ఉన్నారు. ఇటీవలి పేలవమైన ప్రదర్శనలు ఉన్నప్పటికీ, ఈ జట్టు ఆసియా కప్‌లో భారత్‌ను ఓడించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్కంఠభరితంగా ఉంటాయి. ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ జట్టునైనా ఓడించే సత్తా కలిగి ఉంది. మనం వారిపై ఒత్తిడి చేయకూడదు, కానీ నాకు ఈ జట్టు మీద పూర్తి నమ్మకం ఉంది," అని జావేద్ అన్నారు. యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచి, బాబర్ ఆజం వంటి సీనియర్ ఆటగాళ్లను తప్పించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆటగాళ్ల ఎంపికలో కీలక పాత్ర పోషించిందని జావేద్ తెలిపారు. "మేము సీనియర్ ఆటగాళ్లను పూర్తిగా విస్మరించడం లేదు. ప్రస్తుత ఎంపిక ఆటగాళ్ల అభివృద్ధిని బట్టి జరిగింది. సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, మరియు ఫఖర్ జమాన్‌లను ఉదాహరణలుగా చెప్పవచ్చు. సాహిబ్‌జాదా తిరిగి రాగలిగాడు,



సైమ్ కూడా ప్రారంభంలో ఇబ్బంది పడినా తర్వాత రాణించాడు," అని జావేద్ వివరించారు. ఆయన మరింత మాట్లాడుతూ, "ఆటగాడి కెరీర్‌ను ఒక్కసారిగా ముగించలేం. అవకాశాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ప్రస్తుతం కొందరు ఆటగాళ్లు , బిగ్ బాష్ లీగ్ వంటి టోర్నమెంట్లలో అనుభవం సంపాదిస్తున్నారు. ఎవరు మెరుగైన ప్రదర్శన చేస్తారో, వారే జట్టులో చోటు దక్కించుకుంటారు," అని జావేద్ స్పష్టం చేశారు. బాబర్ ఆజం జట్టులో చేరని విషయంపై మాట్లాడుతూ, జావేద్ ఇలా అన్నారు: "బాబర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో మరియు స్ట్రైక్ రేట్‌లో కొన్ని అంశాల్లో మెరుగుపడాలని మేము సూచించాము. అతను దానిపై కఠినంగా పని చేస్తున్నాడు. బాబర్ వంటి ఆటగాడు బిగ్ బాష్ లీగ్‌లో ఆడి, టీ20 ఫార్మాట్‌లో మెరుగైన ప్రదర్శన చేయగలడని నమ్ముతున్నాము. అతను అద్భుతమైన ఆటగాడు, అతన్ని విస్మరించడం అసాధ్యం."



అని జావెద్ పేర్కొన్నాడు.

పాకిస్తాన్ క్రికెట్ జట్టు : సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్ , ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హరీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హరీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మొకిమ్



# టీమ్‌ఇండియా మ్యాచ్?లకు ఫుల్ డిమాండ్

2025 ఆసియా కప్?పైనే ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభం కానుంది. టీమ్‌ఇండియా హాట్ ఫేవరెట్?గా బరిలోకి దిగుతోంది. సెప్టెంబర్ 10న యూఏఈతో భారత్?? తొలి మ్యాచ్? ఆడనుంది. టీ20 ఫార్మాట్లో జరగనున్న ఈ టోర్నీ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భారత్ మ్యాచ్?లకు అత్యంత ఆదరణ దక్కనుంది.2031 వరకు ఆసియా కప్ ప్రసార హక్కులను, ప్రముఖ స్పోర్ట్స్ నెట్?వర్క్? సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా 170 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. దీంతో ఈ టోర్నమెంట్ మ్యాచ్?లన్నీ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టెలికాస్ట్ కానున్నాయి. ఇక డిజిటల్?లో సోనీస్పోర్ట్స్ లో లైవ్ స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో టోర్నీ గురించి ఓ ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ ఆసియా కప్?లోని



మ్యాచ్?లకు కోట్లలో వ్యూస్ రావడం పక్కా. టీమ్‌ఇండియా లీగ్, సూపర్ 4తో కలిపి ఆరు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉంది. అందుకే ప్రసారకర్తగా వ్యవహరిస్తున్న సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్




భారత్ మ్యాచ్?లతో భారీ ఆదాయం సమకూర్చుకునే ప్లాన్ చేస్తుందట! ఈ నేపథ్యంలోనే టీమ్‌ఇండియా మ్యాచ్‌లకు అడ్వర్టైజ్?మెంట్?కు భారీ రేటు నిర్ణయించినట్లు తెలుస్తోంది. 10 సెకన్ల యాడ్?కు రూ.14 నుంచి రూ.16 లక్షలుగా ధర నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఇందులో భారత్- పాకిస్థాన్ మ్యాచ్? కూడా ఉండడం మరో హైలైట్.ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 14న భారత్- పాకస్థాన్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే సూపర్ 4లోనూ ఈ రెండు జట్లు తలపడే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాక్?తో మ్యాచ్? ఆడేందుకు టీమ్‌ఇండియా లెజెండ్స్ జట్టు నిరాకరించింది. ఈ మ్యాచ్?ను బాయ్?కట్ చేసింది. దీంతో ఈ టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్?పై సస్పెన్స్ కొనసాగుతోంది. కానీ, ఒకవేళ ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉంటే మాత్రం, ప్రసారకర్తలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. క్రికెట్?లో భారత్ - పాక్? మధ్య జరిగే మ్యాచ్‌లకు భారీ రెస్పాన్స్ ఉంటుంది. 2023 ఆసియా కప్?లో పాక్- భారత్ మ్యాచ్?ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఓ సమయంలో 2.8 కోట్ల వ్యూస్ వచ్చాయి. క్రికెట్ మ్యాచ్?కు అత్యధికి వ్యూస్ వచ్చిన అదికొద్ది మ్యాచ్?ల్లో ఇది ఒకటి. ఈ క్రమంలోనే ఈసారి కూడా పాత రికార్డులు బద్దలయ్యే ఛాన్స్ ఉంది.




# భువి నుంచి దివికి.. భూటాన్!

**'సంవత్సరానికోసారి భూటాన్ వెళ్లగలిగిన వారు ఈ భూమ్మీద అదృష్టవంతులు' అంటారు ఓల్గా. ఆ అదృష్టాన్ని వెతుక్కుంటూ ముప్పై నుంచి అరవై అయిదేళ్ల వయసున్న మరో పదకొండుమంది మహిళలతో కలిసి వారంరోజుల భూటాన్ యాత్రకు బయల్దేరాను.హైదరాబాద్‌లో ఫ్లయిట్ ఎక్కి, రెండున్నర గంటల తర్వాత వెస్ట్ బెంగాల్‌లోని 'బాగ్ దోగ్రా'లో దిగి.. జీప్‌లో మూడు గంటలు ప్రయాణించాక.. ఇండియా %-% భూటాన్ సరిహద్దు చేరుకున్నాం. రెండుదేశాలను వేరుచేసే విభజన రేఖను చూడటం నాకిదే మొదటిసారి. నేను నిల్చున్న ఆ రెండడుగుల నేలకు.. ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఒకవైపు ప్రపంచంలోనే అతి తక్కువ జనసాంద్రత కలిగిన ఆకలీ అలజడులూ లేని చిన్నదేశం మరో వైపు ఉన్నాయన్న ఆలోచనే నాలో భావోద్వేగాన్ని కలిగించింది. బోర్డర్ మీదే 'ఆన్-అరైవల్ వీసా' తీసుకుని, ఎదురుగుండా ఉన్న పక్క దేశపు హొటల్‌కు చేరుకున్నాం. అక్కడే భోజనం చేసి నిద్రపోయాం.**



## థింపూ యాత్ర

ఉదయాన్నే మా బస్ డ్రైవర్ 'సంగీ వాంగీ', టూర్ గైడ్ 'నోర్బూ' మమ్మల్ని 'కుజూ జంపోలా' (గుడ్ మార్నింగ్) అని పలకరించాక.. అందరం మినీ బస్‌లో భూటాన్ రాజధాని థింపూ బయల్దేరాం. మామూలుగా బోర్డర్ నుంచి థింపూ వెళ్లడానికి అయిదు గంటలు చాలు. కానీ, ముందురోజు వర్షానికి కొండరాళ్లు దొర్లడంతో మా ప్రయాణం మందకొడిగా సాగింది. కనుచూపుమేరా దూది పింజల్లా మేఘాలు. నిటారుగా ఆకాశాన్నంటుతున్న పొడవైన చెట్లు. నల్లటి పాము మెలికల్లాంటి తారురోడ్డు. ప్రయాణం నయన ప్రియం అయినపుడు.. కాళ్లు మాత్రం కుదురుగా ఉంటాయా! అరవైలలో ఉన్నవాళ్లు కూడా ఇరవైలలోకి దూకేశారు. పాటలు, డ్యాన్సులు, నవ్వులు, కేరింతలు. వాంగ్ వేసిన సడన్ బ్రేక్‌తో ఈలోకంలోకి వచ్చిపడ్డాం. 'ఏంటా!?' అని దిగి చూస్తే.. రోడ్డుకు అడ్డంగా పెద్దపెద్ద బండరాళ్లు. రోడ్డు 'సాఫ్' చేయడానికి చాలా టైమ్ పడుతుందన్నారు. రూటు మార్చి, బస్సు థింపూ చేరేసరికి ఇంకో రెండుగంటలు ఎక్కువ పట్టింది. అలా మొదటిరోజు మొత్తం ఒక 'రోడ్ ట్రిప్'లా ముగిసిపోయింది.



## చలో డోర్ డెన్మా..

రెండోరోజు ఉదయమే థింపూకి దక్షిణం వైపు ఉన్న బుద్ధుడి విగ్రహం 'డోర్ డెన్మా' చేరుకున్నాం. 169 అడుగుల ఎత్తుతో బంగారు పూతతో ఉన్న భారీ కంచు విగ్రహం అది. మేఘావృతమైన ఎత్తయిన కొండల మధ్య నీరెండ తాకిడికి పసిడికాంతులతో మెరిసిపోతున్న బుద్ధుణ్ని చూడటానికి రెండు కళ్లూ చాలలేదు. పాలనురగలాంటి మేఘాలు బుద్ధుణ్ని ఆలింగనం చేసుకోవడానికి చేతులు చాపుతున్నాయా? లేక ఆ బుద్ధుడే మేఘాల్లోకి చొచ్చుకుపోతున్నాడా!? అన్నట్టున్న ఆ తథాగతుడి రూపాన్ని చూసి తరించడమే తప్ప.. వర్ణించనలవి కాదు. అసంకల్పితంగా వజ్రాసనం వేసుకుని కాసేపు ధ్యానముద్రలోకి వెళ్లి పరిసరాల్ని మర్చిపోయాను. ఎవరో తట్టి లేపితే అక్కణ్నుంచి మెట్లెక్కి లోపలికి వెళ్లాను. మిరుమిట్లు గొలిపే బంగారుపూతతో చేసిన.. లక్షకు పైగా ఉన్న బుద్ధుడి మినియేచర్ విగ్రహాలను చూసేసరికి మతిపోయింది. అక్కణ్నుంచి దగ్గర్లోనే జరుగుతున్న థింపూ శెచు పండుగ సంబురాన్ని చూడటానికి వెళ్లాం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్‌లో మూడురోజుల పాటు జరిగే అతిపెద్ద ఉత్సవం అది. మేం వెళ్లిన తేదీల్లో ఆ వేడుక రావడం.. నిజంగా మా అదృష్టమే! బౌద్ధ సన్యాసుల ప్రార్థనలు, నృత్య ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణ. పసిపిల్లల నుంచి పండుముసలి వరకు.. వేలాదిమంది రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో, పుష్పాలంకరణలతో ఆడుతూ పాడుతూ ఉంటే.. పూలసింగిడి నేల మీదికి దిగి నాట్యం చేస్తున్నట్టుగా అనిపించింది. ఇంతలో సన్నని తుంపర్లతో కూడిన జల్లు మొదలయింది. అన్ని వేలమంది ఉన్నా కూడా ఎక్కడా గోల, తోపులాట లేకుండా క్రమశిక్షణతో ఉండటం చూసి ఆశ్చర్యపోయాను.

## 'సింప్లీ' సూపర్బ్

అక్కణ్నుంచి సింప్లీ భూటాన్ మ్యూజియం చేరుకున్నాం. లోపల చుట్టూ గుడిసెలాంటి దాంట్లో మమ్మల్ని కూర్చోబెట్టి చిన్నకప్పుల్లో సంప్రదాయ వైన్ సర్వ్ చేశారు. మ్యూజియంలో ఒక్కో అర దాటుతుంటే.. అక్కడి గ్రామీణ జీవన విధానం, వంటగది సామాన్లు, ఆహారపు అలవాట్ల గురించి వివరించాడు నోర్బూ. తర్వాత మాకు అల్పాహారం వడ్డించి, సంప్రదాయ నృత్యాన్ని ఏర్పాటుచేశారు. కాసేపయ్యాక మేం కూడా వారితో జతకలిసి చిందులు వేశాం. మా తర్వాతి డెస్టినేషన్.. పునాఖా. రెండుగంటల ప్రయాణం. "పదినిమిషాలు నడవగలిగిన వాళ్లు రండి, సస్పెన్షన్ బ్రిడ్జ్ చూడొచ్చు" అని చెప్పాడు నోర్బు. ఓ కిలోమీటర్ నడిచి రంగు రంగుల జెండాలు కట్టిన సన్నటి పొడవైన సస్పెన్షన్ బ్రిడ్జ్ దగ్గరికి చేరుకున్నాం. ఉక్కు, చెక్క పలకలతో నిర్మితమైన ఆ వంతెన ఎక్కగానే ఒకలాంటి స్ప్రింగ్ మూమెంట్‌తో భలే థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ వంతెన కిందుగా పారే నది పేరు.. పోచు. దీన్ని తండ్రి నది అనీ, మరొకచోట పారే మోచు (భూటాన్‌లోని అతి పెద్ద నది)ని 'తల్లి నది' అని అంటారట. ఈ పోచు-మోచుల సంగమ నది.. 'పునా సంగ్ చూ' కూడా చూశాం.అక్కడ బస్సెక్కగానే "ఇప్పుడు మిమ్మల్ని ఒక అద్భుతమైన చోటికి తీసుకెళ్తున్నాం. అక్కణ్నుంచి మీకు కదలాలని కూడా అనిపించదు" అని ఊరించసాగాడు నోర్బూ. అదేంటా అన్న ఎక్జయిట్మెంట్‌లో ఉండగానే బస్సు ఆగింది. పొలోమంటూ దిగి తలోదిక్కూ పోయాం. 'డోచులా' అనే పర్వత మార్గంలో మంచు ఆవరించిన నూట ఎనిమిది 'స్మారక స్థూపాల' వరుస ఎంతో మనోహరంగా కనిపించింది. వాటి మీదున్న రంగురంగుల కళాత్మక నిర్మాణాల నుంచి కన్ను తిప్పుకోవడం అసాధ్యం. ఇది థింపూ-పునాఖా రహదారిపై ఉంది. ఇక్కడే బొటానికల్ పార్క్, లఖాంగ్ అనే మోనాస్ట్రీ కూడా చూశాం.



అదిగదిగో.. హిమాలయం


అక్కణ్నుంచి వెనుదిరిగి, ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి నా మనసు, కళ్లూ పారాచూట్‌లాగా విచ్చు కున్నాయి. ఆకుపచ్చ, నీలి, తెలుపు రంగుల్లో తైలవర్ణ చిత్రరాజంలా కనిపించాయి హిమాలయాలు. చిన్నప్పటి నుంచి వాటి గురించి గొప్పగా చదివీ చదివీ, వినీవినీ ఎప్పుడెప్పుడు చూస్తానా!? అని ఉవ్విళ్లూరిన 'ది గ్రేట్ హిమాలయాస్' ఒక్కసారిగా కళ్లెదుట కనిపించేసరికి నా గుండె లయ తప్పింది. ఎదురుగా ఉన్న మెట్లమీద కూర్చుని వాటి అందాలను చూస్తూ ఎంతసేపు గడిపానో? పాలనురుగు, లేత, ముదురు నీలి రంగుల టైఅండ్‌డై చీరలా, జలతారు పరదాల్లాగా పరుచుకుని గాలికి రెపరెపలాడుతున్నట్టు కనిపించే ఆ హిమవన్న గాన్ని ఏకాంతంగా చూస్తుంటే ఏదో తెలియని అవ్యక్తాను భూతి, దగ్గరితనం, ఇంకేదో గుబులు. ఆ ఫీలింగ్ మాటల్లో చెప్పలేం. ఆ భారమైన క్షణాలను వదిలి రావడం అంత తేలికేం కాదు. తరువాతి రోజు 'పారో' సిటీకి బయల్దేరాం. దారిలో రోడ్డుకు ఇరువైపులా అమ్ముతున్న కూరగాయలను ఆసక్తిగా చూస్తూ, మక్క కంకులను కొనుక్కుని తింటూ పునాఖా జాంగ్ దగ్గర కాసేపు ఆగి, భూటానీయుల సంప్రదాయ దుస్తులను అద్దెకు తీసుకుని.. వేసుకుని.. ఫొటోలు దిగాం. దగ్గర్లో ఉన్న రెండు 'బౌద్ధ మొనాస్ట్రీ'లను దర్శించుకున్నాం.మా చివరి పాయింట్ 'టైగర్స్ నెస్ట్'. పారో వ్యాలీకి ఎదురుగా ఉన్న క్లిఫ్ సైడ్‌లోని మఠం. ఇదే బౌద్ధుల పరమ పవిత్ర దేవాలయం. వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు. లోపల 'బౌద్ధ దేవత' కొలువై ఉంటుంది. ఈ దేవతే భూటాన్‌కు బౌద్ధాన్ని పరిచయం చేసిందని అంటారు. ఆరో రోజు ఓ ఇంట్లో భూటాన్ సంప్రదాయ వంటకాలను రుచి చూశాం. ఇంట్లోకి వెళ్లగానే ఒక అందమైన స్త్రీ చిరునవ్వుతో వెల్‌కమ్ డ్రింక్ ఇచ్చింది. భూటాన్‌లో మొదటిసారి ఆరోగ్యకరమైన వెజ్, నాన్ వెజ్ వంటకాలతో కూడిన 'స్థానిక భోజనం' చేశాం. చివరిగా పెరట్లో కాసిన ఆపిల్‌కాయల ముక్కలు తిని, స్వచ్ఛమైన గాలిని హృదయం నిండుగా పీల్చుకుని.. ఆమెకు కృతజ్ఞతలు చెప్పుకొని బయటికి వచ్చాం. అప్పుడు చెప్పాడు నోర్బు మాకు.. ఆమె అతని భార్య అని, అది అతని ఇల్లే అని. "ముందు ఎందుకు చెప్పలేదు!?" అంటే.. "మీరు భోజనం ఎలా ఉందో చెప్పాక చెబుదామనుకున్నా!" అని చెణికాడు.



"భూటాన్ అందమైన దేశం, ఆనందకరమైన దేశం అంటున్నారు కదా.. ఎప్పుడూ ఇలాగే ఉంటుందా!?" అన్న నా ప్రశ్నకు నోర్బు జవాబు.."ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా ఉన్నాం. ఈ మధ్యనే తలుపులు తెరిచి పర్యాటక దేశంగా మారాం. కానీ, ఈ మధ్య వెలుస్తున్న కొత్త కట్టడాలు, నిర్మాణాలు, పర్యాటకుల సందడి చూస్తుంటే.. మాకూ కొంత ఆదుర్దాగానే ఉంది. ఏం అభివృద్ధి జరుగుతుందో, ఎంత విధ్వంసం అవుతుందో!" అతని స్వరంలోని సన్నని విషాద జీర అర్థమై, ఏం మాట్లాడాలో తెలీక మౌనాన్ని ఆశ్రయించి.. అతనికి 'కద్రిన్ చేలా (వీడ్కోలు)' చెప్పి.. దివి నుంచి భువికి తిరుగు ప్రయాణం అయ్యాం.

## రాజువయ్యా..

ఇక్కడ అడుగడుగునా రాజు, అతని కుటుంబం ఫొటోలు కనిపిస్తాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండటం వింతేం కాదు కానీ, ఇళ్లు, హొటళ్లు, దుకాణాల్లో ఎక్కడ చూసినా అవే ఫొటోలు. ఇంత స్వీయారాధన ఏంటా!? అనుకున్నాను. కానీ భూటాన్ ప్రజల హాపినెస్ ఇండెక్స్ చూశాక.. వారికి రాజు పట్ల ఉన్న ప్రేమ అర్థం అయింది. భూటాన్ రాణి 'జెత్సునా పెమా' ఒక విలక్షణమైన, దృఢమైన మహిళ. స్త్రీవాద ఉద్యమాలతోపాటు, శిశు సంరక్షణకు పాటుపడే అనేక అంతర్జాతీయ సంస్థలలో ఆమె క్రియాశీలకంగా పనిచేస్తున్నది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# ప్రేమకథల్లో ఇదో కొత్త కోణం

నరేష్ అగస్త్య, రబియా ఖతూన్ జంటగా రూపొందిన రొమాంటిక్ మ్యూజికల్ లవ్‌స్టోరీ 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'. విపిన్ దర్శకుడు. ఉమాదేవి కోట నిర్మాత. ఈ నెల 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత ఉమాదేవి, దర్శకుడు విపిన్ సోమవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'ఇది అచ్చమైన తెలుగు సినిమా. మా దర్శకుడు విపిన్ భాషాభిమాని. అందుకే ఈ సినిమా ఆద్యంతం తెలుగుదనంతో నిండి ఉంటుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య ప్రేమ ఎలా పుడుతుంది? అనేది ఈ కథలో చాలా ఆసక్తికరమైన అంశం' అని నిర్మాత ఉమాదేవి తెలిపారు. 'ఇందులో హీరోది మ్యూజికల్‌గా ప్రూవ్ చేసుకోవాలనుకునే పాత్ర. నరేష్ అగస్త్య అద్భుతంగా నటించారు. ఈ పాత్ర కోసం మ్యూజిక్ టీచర్‌ని పెట్టుకొని బేసిక్స్ నేర్చుకున్నారాయన. ఊటీలో ఇప్పటివరకూ ఎవరూ షూట్ చేయని లొకేషన్లలో చిత్రీకరణ జరి పాం. అని దర్శక, నిర్మాతలు చెప్పారు.



# సుహాస్ 2.0ను చూస్తారు


సుహాస్ హీరోగా రూపొందుతున్న కామెడీ ఎంటైర్టెనర్ 'హే భగవాన్!'. శివాని నాగరం కథానాయిక. గోపి అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. సుహాస్ పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. సస్పెన్స్, కామెడీతో ఈ టీజర్ సాగింది. టీజర్‌లో సుహాస్ ట్రెండీ స్టైలిష్ ఎంట్రీ ఆకట్టుకుంటుంది. శివాని నాగరం గ్లామరస్‌గా కనిపించింది. 'నా కలర్‌ఫొటో, రైటర్ పద్మభూషణ్ సినిమాలకు పనిచేసిన గోపి.. నా సినిమా ద్వారానే దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉంది. షణ్ముఖ ప్రశాంత్ అద్భుతమైన కథ అందించారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది.' అని సుహాస్ నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా శివానీ నాగరం, నరేష్ వి.కె,లతోపాటు దర్శక, నిర్మాతలు కూడా మాట్లాడారు.

# డైరెక్టర్ కథ చెప్పగానే షాకయ్యా!



'ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేశాను. ఇలాంటి పాత్ర కోసమే ఇన్నాళ్లూ వెయిట్ చేశా. కొత్త పాయింట్‌తో వస్తున్న సినిమా ఇది. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఒక ఆడియన్‌గా ఈ సినిమా నాకు చాలా బాగా నచ్చింది.' అని శ్రీదేవి విజయ్‌కుమార్ అన్నారు. నారా రోహిత్ కథానాయకుడిగా రూపొందిన సినిమా 'సుందరకాండ'. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది.ఈ సందర్భంగా ఇందులో కథానాయికల్లో ఒకరైన శ్రీదేవి విజయ్‌కుమార్ సోమవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'ఇన్నేళ్ల గ్యాప్ తర్వాత నన్నునేను స్క్రీన్‌మీద చూసుకోవడం ఎక్సైటింగ్‌గా ఉంది. ప్రభాస్‌కు జోడీగా నేను నటించిన 'ఈశ్వర్' సినిమా లాస్ట్ ఇయర్ రీరిలీజ్ అయింది. ఆ నెక్ట్స్ ఇయర్ మళ్లీ నేను హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్.' అంటూ ఆనందం వెలిబుచ్చారు శ్రీదేవి విజయ్‌కుమార్. డైరెక్టర్ ఈ కథ చెప్పగానే షాక్ అయ్యానని, ఇలాంటి పాత్ర చేయడం ఇదే ప్రథమమని, తన పాత్రలో డిఫరెంట్ ఎమోషన్స్ ఉంటాయని శ్రీదేవి చెప్పారు.





# సోషియో ఫాంటసీ త్రిబాణధారి బార్బరిక్

సత్యరాజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతికిరణ్ ఇతర కీలక పాత్రధారులు. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వానర సెల్యూలాయిడ్ పతాకంపై విజయ్‌పాల్ రెడ్డి అడిదెల నిర్మించారు. దర్శకుడు మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 29న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తొలుత ఈ చిత్రాన్ని ఈ నెల 22న రిలీజ్‌కు సన్నాహాలు చేశామని, అయితే సరైన థియేటర్ల లభ్యత కోసం 29కి వాయిదా వేశామని మేకర్స్ తెలిపారు. పౌరాణిక పాత్ర ఈ లోకంలోకి వస్తే ఏం జరిగిందన్నదే ఈ చిత్ర కథాంశమని, సోషియో ఫాంటసీ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని, ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని దర్శకుడు తెలిపారు.

# నా కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్!

'ఈ సినిమాలో నేను అందరికీ కనెక్ట్ అయ్యే పాత్రలో కనిపిస్తా. సినిమా బాగా నచ్చితే మీ మిత్రులందరికీ చూడమని చెప్పండి. కొత్తదనంతో కూడిన ఈ కథ ప్రతి ఒక్కరినీ మెప్పిస్తుంది' అని చెప్పింది అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'పరదా' చిత్రం ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించారు. ఆదివారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. చిరంజీవిగారి జన్మదినమైన ఈ నెల 22న సినిమా విడుదల కావడం ఆనందంగా ఉందని తెలిపింది. ఇలాంటి మహిళా ప్రధాన కథలకు ఆదరణ దక్కితే భవిష్యత్తులో మరిన్ని సినిమాలు వచ్చే అవకాశం ఉంటుందని దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తెలిపారు.రెండేళ్ల ప్రయాణమిదని, కంటెంట్‌ను నమ్మి సినిమా చేశామని నిర్మాతలు శ్రీనివాసులు పీవీ, శ్రీధర్, విజయ్ డొంకడ పేర్కొన్నారు. ఈ వేడుకలో చిత్ర ప్రధాన తారాగణం దర్శన రాజేంద్రన్, సంగీత, పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలు ఉంటే సిబ్బంది దృష్టికి తీసుకురండి

## ట్రాన్స్ కో ఎస్ఈ మల్చూర్ నాయక్

మంగపేట, ఆగస్టు 19 ( అక్షర కలం ) :


మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే అక్కడి సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ట్రాన్స్ కో భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్ఈ ) మల్చూర్ నాయక్ విద్యుత్ వినియోగదారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ సమావేశపు గదిలో మండలంలోని విద్యుత్ వినియోగదారులతో విద్యుత్ అధికారులు సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యలు , సిబ్బంది పనితనం, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో ఎస్ఈ మల్చూర్ నాయక్ మాట్లాడుతూ తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలు, వంగిపోయిన, చెడిపోయిన పోల్స్ , తక్కువ ఎత్తులో ఉన్న పోల్స్ , వదులుగా ఉన్న లైన్లు తదితర సమస్యలు ఉంటే సిబ్బంది దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ములుగు డివిజనల్ ఇంజనీర్ ( డీఈ ) పీ .నాగేశ్వరరావు, మంగపేట ఏఈ కృష్ణారావు , మండలంలోని విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

**-కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి ఆసుపత్రి భవనాలను ప్రారంభించండి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం : జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికారయంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ప్రతి యేటా సీజనల్ వ్యాధుల బారీనపడి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికే కొణిజర్ల మండలంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. వ్యాధులు ప్రబలుతున్న గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల్లో తగినన్ని మందులు సరఫరా చేయడంతో పాటు సిబ్బందిని నియమించాలని అవసరమైతే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం కావాలని సురేష్ కోరారు. పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి సహా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఆసుపత్రి భవనాలు నిర్మాణం పూర్తి చేసుకుని కాంట్రాక్టర్ అప్పగించినా ప్రారంభించడం లేదని శిథిల భవనాల్లో వైద్య సేవలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణం భవనాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఎడ తెగని వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా మెట్ట పంటలు దెబ్బతిన్నాయని నదులు, వాగులు, ఏర్ల పరివాహక ప్రాంతంలో పంట పొలాలు నీట మునిగాయని నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలను రక్షించుకునేందుకు ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

# డీజే శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన కేసులు నమోదు చేస్తాం..తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ..



అక్షర కలం/ తల్లాడ:

డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రానున్న గణేశ్ ఉత్సావాలను దృషిలో పట్టుకొని మంగళవారం తల్లాడ మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో తల్లాడా పోలీస్ స్టేషన్ లో సమావేశం అయిన తల్లాడ ఎస్సై వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు.

అక్షర కలం,కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి జాతీయ రహదారి167 పై పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు. అదేవిధంగా రాత్రి వేళలో వెళగని కొన్ని విద్యుత్ దీపాలు. హైమాస్ట్ దీపాలు రాత్రి వేళలో సరిగ్గ వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోల్ ముంతల్ పహాడ్ స్టేజ్ నుంచి చిన్న అడిశర్లపల్లి వరకు దాదాపు 5 కిలోమీటర్లు మేర ఈ విద్యుత్ దీపాలను అమర్చారు.కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇవి వెలగడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టుచినట్లు కనబడుతుంది. ఇదే కాకుండా మల్లెపల్లి గ్రామపంచాయతీలో కూడా పగటి సమయాలలో చాలా చోట్ల విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. దీనిపై గ్రామపంచాయతీ అధికారులు ఏరోజు పట్టించుకోవడం లేదు ఇలా విద్యుత్ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ విద్యుత్ వినియోగ భారం సామాన్య ప్రజలపై పడుతుంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని దీనిని సరి చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.



# జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ : జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

## - సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం









అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి

: మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు. ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మన ముందుంచుతుందని అన్నారు . ఒకే ఫ్రేమ్లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్షాప్లు నిర్వహించి, వారికి ఫోటోగ్రఫీలో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి గుర్తుచేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరిఫ్, జనరల్ సెక్రిటర్ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బకాయిలను సెప్టెంబర్ 12 నాటికి పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



సూర్యాపేట, అక్షర కలం/ ప్రతినిధి:

అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు మిల్లర్లతో, పౌర సరఫరా శాఖ అధికారులతో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్ కి చెందిన వడ్లను వేగవంతంగా మిల్లింగ్ చేసి ఇచ్చిన గడువు లోగా సి ఎం ఆర్ పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరా అధికారులు మిల్లులలో తనిఖీలు చేపట్టాలని అలాగే రోజు వారి నివేదికలను తమకి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో డి ఎస్ ఒ మోహన్ బాబు, ఏ ఎస్ ఒ శ్రీనివాసరెడ్డి,డి టి రాజశేఖర్,ఆర్ ఐ లు శ్రీకాంత్, ప్రమోద్,మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం:



చిట్యాల / అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని ఏపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానంలో స్థానాలను పొందిన విద్యార్థులకు గురువారం నాడు గ్రోతి ఈశ్వర ట్రస్ట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తమగ్రేడ్ పొందిన ఉప్పల అజయ్ మరియు అతని తల్లిదండ్రులకు, ద్వితీయ స్థానంలో వచ్చిన వలిగొండ గాయత్రి వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి మేమేంటో తో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబిహ, ట్రస్ట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సభ్యులు వెంకటేష్ గౌడ్, సాయన్న, పరమేష్ గౌడ్, నాజర్, గుమ్మి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మంగపేట, ఆగస్టు 19 ( అక్షర కలం ) : మంగపేట మండలంలోని పలు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్ఈ ) మల్చూర్ నాయక్ , ట్రాన్స్ కో ములుగు డీఈ పులుస%శ్రీ% నాగేశ్వరావు, మంగపేట ఏఈ కృష్ణారావుకు మంగళవారం వినతి పత్రం అందచేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ సమావేశపు గదిలో జరిగిన విద్యుత్ వినియోగదారుల సమావేశానికి విచ్చేసిన భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్ఈ ) మల్చూర్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు విద్యుత్ సమస్యలను మైల జయరాం రెడ్డి ట్రాన్స్ కో ఎస్ఈ మల్చూర్ నాయక్ దృష్టికి తీసుకెళ్ళారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**

**ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి**

**- - జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల పైన అవగాహన కల్పించాలి .**

**వినాయక చవితి, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలు శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలి ..**

**విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీసు అధికారులకు పతకాలు అందజేత..**

నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి :

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, దయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. %ఫ్ట్రజూం://ఞఞ.ఎఎవతీఎతీఅఎవ.ఙ్రశీజ.ఱఅ%/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృ ష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.వారి మళ్ళీ రిపిటెడ్ గా దొంగతనాలకు పాల్పడితే గ్యాంగ్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.



# 24,25న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

## తల సేమియా బాధితులకు ఆసరాగా రక్తదాన శిబిరం

## దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల సేకరణ కు శిబిరాల ఏర్పాటు

## విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమవంతు కర్తవ్యంగా ఈనెల 24, 25న ఖమ్మంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజయోగిని బ్రహ్మకుమారి అధిపతి ఖమ్మం ఇన్చార్జి బి. కె. అరుణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆపదలో ఉన్న బాధితులకు వినియోగించేలా మానవ సేవయే మాధవ సేవగా భావించి, తమవంతు కర్తవ్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఖమ్మంలోని కస్బాబజార్ రామాలయం టెంపుల్, కెవిఎమ్ షోరూం సమీపంలో ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో ఈనెల 24, 25న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధితులకు, అదేవిధంగా ఆపదలో ఉన్న పేషెంట్లకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసే దాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందించటం జరుగుతుందన్నారు. మానవత దృక్పథంతో చేసే ఈ సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి గీత, బ్రహ్మకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర కలం /ప్రతినిధి :**

ఉపాధ్యాయ, ఉద్యోగస్థులకు ఆశనిపాతంగా మారి నటువంటి %జూూ% ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన %ూ=ుఖ-ూ% పూనుకుంది. దానిలో భాగంగానే సంఘం ఆధ్వర్యంలో ఈ సెప్టెంబర్ 01, 2025,సోమవారం నాడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు మహాధర్నాను చేపట్టడం జరిగింది. మహాధర్నా పోస్టర్ ను ఈరోజు %గూను% ముష్టిపల్లి, %గూను% పసునూరు, %గూను% నాంపల్లి మరియు వివిధ పాఠశాలల్లో ఆవిష్కరించడం జరిగింది. %జూూ% ను సంపూర్ణంగా అంతం చేసి %ూూ% ను తీసుకొచ్చే బాధ్యత %ూ=ుఖ% సంఘం తీసుకుందని, ఈ మహాధర్నాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై,ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మహాదర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ అజయ్ కుమార్, శ్రీమతి రమాదేవి,మండల శాఖ అధ్యక్షులు శ్రీ మర్రు రఘువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి , శ్రీ దారావత్ బాలాజీ నాయక్, గౌరవ అధ్యక్షులు శ్రీ కర్నాటి అరుణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు శ్రీ నక్క యుగంధర్, శ్రీ సీత వెంకటయ్య, శ్రీ సారంగి సైదులు, శ్రీ శ్యామల కిరణ్ కుమార్, జిల్లా బాధ్యులు శ్రీ యాదగిరి,శ్రీ వీరయ్య, శ్రీ శ్రీధర్ రెడ్డి, శ్రీ వెంకన్న, శ్రీమతి ఇన్నాసమ్మ, శ్రీమతి అరుణ, శ్రీమతి శిరీష,శ్రీమతి తబస్సుమ్ శ్రీమతి రాజేశ్వరి,శ్రీమతి శ్రీలత,శ్రీమతి జ్యోతి, శ్రీమతి వసీమున్నిసా, శ్రీమతి మహిత, శ్రీమతి లక్ష్మి మండల బాధ్యులు, శ్రీ రాంభూపాల్ రెడ్డి, శ్రీ దామోదరా చారి, శ్రీ శంకరయ్య,శ్రీ సుధాకర్ రెడ్డి, శ్రీ శ్రీనివాస చారి, శ్రీ విజయ సారధి, శ్రీ విజయ్ కుమార్ రెడ్డి గార్లు, సీనియర్ కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


## మున్సిపాలిటీకి పద్మశాలి పొదుపు సంఘం డెడ్ బాడీ ఫ్రీజర్ బహూకరణ....



**అక్షర కలం /ప్రతినిది :**

హుస్నాబాద్ పద్మశాలి బంధుమిత్ర పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల విలువ గల డెడ్ బాడీ ఫ్రీజర్ ను హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కు బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ పొదుపు చేయగా మిగిలిన డబ్బులను విందులు, విహారయాత్రల పేరుతో వృధా చేయకుండా హుస్నాబాద్ పట్టణం ప్రజలకు అంత్యక్రియల సమయంలో ఉపయోగ పడేలా డెడ్ బాడీ ఫ్రీజర్ ను అందజేయడం అభినందనీయమని పొదుపు సంఘ సభ్యులను కొనియాడారు. అనంతరం కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఫ్రీజర్ అవసరం ఉన్నవాళ్లు తమను సంప్రదించాలని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ కేడం లింగమూర్తి, పొదుపు సంఘం గౌరవ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప ప్రభాకర్, మండల అధ్యక్షులు బూర్ల రాజయ్య, కార్యదర్శి కొండ సతీష్, కోశాధికారి వెలదండి లక్ష్మి పతి, ఉప అధ్యక్షులు దూడం నాగభూషణం, చింతకింది శ్రీనివాస్ , కొత్తకొండ స్వామి, పంతం కన్యాకుమారి, చిప్ప రాజేశం, బొడ్డు రాజేశం, వెలుదండి భాస్కర్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.



**అక్షరకలం /ప్రతినిధి :**

కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముక్కెర రాజు ప్రధాన కార్యదర్శి బైరగోని రాము ఉపాధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ కోశాధికారి కొడముంజ రాజ్ కుమార్ ప్రచార కార్యదర్శి పశ్చిమట్ల శ్రీకాంత్ గౌరవ సలహాదారులు తాడూరి సురేష్ ఎలుగూరి మహేష్ కొండి రవీందర్ కళ్లెం లక్ష్మణ్ ముక్కెర రమేష్ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి గారు మరియు యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హుస్నాబాద్ పాఠశాల అభివృద్ధి దృష్ట్యా సమావేశం

**అక్షర కలం /ప్రతినిధి:**

ఈ సమావేశానికి ముఖ్య అతిథులు విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి , ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస రావు, కరినగర్ విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు , విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్ పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్చించారు.సంఖ్య పెంపుదల, అభివృద్ధి కోసం ప్రయత్నించాలని , ఇప్పటి నుండే ప్రచారాన్ని ప్రారంభించాలని, ఆర్థిక వనరుల అభివృద్ధి కోసం పాటుపడాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశం లో ప్రబంధకారిణి అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్ ,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ , పాఠశాల ఉపాధ్యక్షులు నాగిళ్ళకృష్ణమూర్తి, కార్యదర్శి బబ్బుల రవీందర్ , సహ కార్యదర్శి పోల్సాని బాపురావు ,కోశాధికారి బొమ్మగాని సతీష్, సభ్యులు దూడం నాగభూషణం,సమితి సభ్యులు దొడ్డి శ్రీనివాస్, గంగం రాంరెడ్డి ,చిట్టి దేవేందర్ రెడ్డి , ప్రధానాచార్యులు పాల్గొన్నారు.



## మహా ఘనుడు డాగూరే





**మంగపేట, ఆగస్టు 19 ( అక్షర కలం )**

: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగపేట మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . మండల కేంద్రమైన మంగపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫోటో గ్రాఫర్స్ ఫోటో పితామహుడు డాక్టర్ లూయిస్ డాగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా పలువురు ఫోటో గ్రాఫర్స్ మాట్లాడుతూ జీవం లేని చిత్రాలతో హావభావాలు పలికించే కెమెరాను కనిపెట్టి ఫోటోగ్రఫీ కళను ప్రపంచ వ్యాప్తం చేసిన మహా ఘనుడు డాగూరే అన్నారు . ఆయన స్పూర్తితో నేడు లక్షలాది మంది ఫోటోగ్రాఫర్లు తమ కుటుంబాలను పోషించుకుంటూ సమాజంలో గౌరవప్రదమైన స్థితిలో ఉన్నతంగా జీవిస్తున్నారని అన్నారు . ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ రంగం అభివృద్ధి, దాని ప్రాధాన్యత, నేటి డిజిటల్ యుగంలో దాని వృద్ధి గురించి చర్చించారు. ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్న సవాళ్లు, అవకాశాలపై కూడా పలువురు ఫోటోగ్రాఫర్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు వడ్లకొండ వీరయ్య, వంగరి విశ్వనాథ్ ( లియో ఫ్లెక్సీ ) , అక్కపెల్లి నరేష్, ఇప్పాల నరేష్ , పూజారి శ్రీనివాస్ , పల్లపు రమేష్ , కోడం రాజు, శివనేని మహేష్, ఉగ్గుమల్ల గణేష్, పిల్లలమర్రి కార్తీక్, మాటూరి సాయి, బండి రాకేష్, వంకాయల రాము, కోకిల రామ్మోహన్ పాల్గొన్నారు.

## కంచర్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న..

**అక్షర కలం/ ప్రతినిధి:**

అనుముల మండలం హాలియ మున్సిపాలిటీ పరిధి వాస్తవ్యులు అయినటువంటి కంచర్ల సత్యనారాయణ రెడ్డి లక్ష్మమ్మ మరియు చలకుర్తి వాస్తవ్యులు సల్లా అంజిరెడ్డి ఆహ్వానం మేరకు మంగళవారం నాడు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.ఆనంతరం కంచర్ల సత్యనారాయణ రెడ్డి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నీ శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,సల్లా అంజిరెడ్డి,సల్లా తిరుమల్ రెడ్డి,సల్లా వెంకట్ రెడ్డి,కొల్లు మల్లారెడ్డి,గొంది యాదగిరి రెడ్డి,పెంచలకుంట్ల నర్సిరెడ్డి, కొడుమూరు వెంకటరెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం,పోలోజు రమేష్ చారి, అనుముల కోటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...



## గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలి... సిపిఎం నాయకులు యస్.కే.బషీర్.



**అక్షర కలం /ప్రతినిధి :**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దవూర మండలం పర్వేదుల గ్రామంలో %ంఎ ర్% కాలనీ లో సర్వే నిర్వహించడం జరిగింది .అతుకుల తో కూడిన కరెంట్ లైన్ , మురికి గుంతల లో దోమల బెడద ,మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సీపీఎం నాయకులు బషీర్ తెలిపారు. అనంతరం యస్ కే.బషీరు మాట్లాడుతూ %జవీూ% రాష్ట్ర పిలుపు మేరకు వివిధ గ్రామాల్లో సర్వ్ నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా ప్రజలని సమీకరించి రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తాం అని అన్నారు. తెగిపోతున్న కరెంట్ లైన్ మార్చాలని , గుంతలు ఉన్న దారులను సి.సి.రోడ్లు వేయాలని , మురికి కాలువలు నిర్మించాలని అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వితంతు , వికలాంగులకు , వృద్ధులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ,రైతు రుణ మాఫీ కానీ వారికి రుణ మాఫీ చేయాలని పర్వేదుల %జూవీ% శాఖ తీర్మానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ బగ్గు , రమావత్ లచ్చు, దసురు, కే భాష, ఏ వెంకన్న, ఎస్ కే మైనుద్దీన్, కే సైదులు, సాంబయ్య, విష్ణు, కోటేష్, శీను, వెంకన్న, మహేష్, పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్మించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ నియోజకవర్గం / అక్షర కలం,( ప్రతినిధి )**

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నియోజకవర్గ





పరిధిలోని నకిరేకల్, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు విద్యశాఖ అధికారులు, మరియు ఉపాధ్యాయులతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరే శం సమీక్ష సమావేశం నిర్వహించారు., ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం పలు పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక వసతులను విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులు ఎక్కువ మక్కువ చూపే విధంగా చూడాలని విద్యాశాఖ అధికారులకు , ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చ్కెర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చ్కెర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, %ూూజూ% చ్కెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 23 న భద్రాచలంలో జాబ్ మేళా

### గిరిజన అభ్యర్థులు హాజరు కావాలి

### ఐటీడీఏ ప్రాజెక్ట్అధికారి బి రాహుల్

**అక్షర కలం/ భద్రాచలం**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగయువతి యువకులకు ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగఅవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 23 బయోకాన్ కంపెనీ హైదరాబాదులో అప్రెంటిస్ గా పని చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ తెలిపారు విద్యా హారతులు 2024 మరియు 25 సంవత్సరల నుండి ప్రెషర్లను ఎంపిక ప్రక్రియకు అర్హులని బిఎస్సి కెమిస్ట్రీ. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ. డిప్లమా కెమికల్. బీటెక్ కెమికల్ చదివి ఉండాలని సంవత్సరకాల అప్రెంటీస్ శిక్షణకు గాను నెలకు రూ.10000 పాయలు స్టైఫండ్ ఇవ్వబడునని ఆయన అన్నారు ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు.కుల ధృవీకరణ పత్రాలు. ఆధార్ కార్డు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో 23 .08.2025 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయన కోరారు పూర్తి వివరాల కొరకు 9063839994,6302608905 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

# అర్హులైన నీరు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### పట్టాలు ఇచ్చారు పొజిషన్ చూపించడం మరిచారు స్థలాన్ని పరిశీలించిన (సిపిఐ ఎం) మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సీపీఐ ఎం మండల ప్రతినిధి బృందం



**అక్షరకలం/తిరుమలాయపాలెం :**

తిరుమలయపాలెం మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిపిఎం పోరాట ఫలితంగా 130 మందికి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారు కానీ ఇంతవరకు పొజిషన్ చూపించకపోవడం వల్ల పేదలందరూ కూడా అందులోకి పోలి పరిస్థితి ఏర్పడింది ఆ యొక్క విషయంపై అనేకసార్లు ప్రభుత్వ అధికారులు మంత్రికి విన్నవించుకుంటే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్డీవోలు ఎమ్మార్వో ని పేదలకు పొజిషన్ చూయించాలని ఆదేశించడం జరిగింది కానీ ఇంతవరకు ఆ యొక్క విషయంపై అధికారులు స్పందించకుండా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను విమర్శించారు ఆ యొక్క ఇంటి స్థలాలను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించారు స్వయానా రెవిన్యూ శాఖ మంత్రి చెప్పినప్పటికీ ఆర్డిఓ చెప్పినప్పటికీ ఇంటి స్థలాలకు పొజిషన్ చూయించకపోవడం అన్యాయమని ఇప్పటికైనా మండల తహశీల్దార్ స్పందించి ఒక ఇంటి స్థలాలను అర్హులైన నీరు పేదలకు ఇవ్వాలని లేని ఎడల పేదలే ఆ యొక్క స్థలాన్ని ఆక్రమించుకుంటారని ఇప్పటికైనా మంత్రిగారు స్పందించి పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇంటి స్థలాల విషయంలో కొంతమంది పేదల వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయటం అన్యాయమని అరువులు లేని వారు ఉంటే తీసివేయొచ్చని దానికి గ్రామసభలోనా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని కానీ పేదలకు అన్యాయం చేయటం దారుణమని వెంటనే స్పందించకపోతే మరో ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు నేరుసుల వెంకటేష్ కొమ్ము నాగేశ్వరరావు మద్దినేని శ్రీనివాస్ రావు దొండేటి నిర్మల్ రావు కొమ్ము బాబు సుందరయ్య సత్యనారాయణ రామనాథం పోలబోయిన ముత్తయ్య రామకృష్ణ స్వాతిముత్యం కొమ్ము వెంకన్న కొమ్ము ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినందుకుగాను సూర్యపేట జిల్లా ,పాలకీడు మండలం, జాన్ పహాడ్ గ్రేడ్- 4 గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ

**సూర్యాపేట, అక్షర కలం/ ప్రతినిధి :**

ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేస్తూ జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్య గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని , రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసి విధులపట్ల నిర్లక్ష్యం వహించినందుకుగాను,జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్యను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. క్రమశిక్షణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు వెంకయ్య సస్పెన్షన్ లో కొనసాగుతారని, సస్పెన్షన్ సమయంలో ఎట్టి పరిస్థితులలో జాన్ పహాడ్ ను వదిలి వెళ్ళకూడదని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.కాగా జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. అంజయ్య మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేస్తున్నట్లు వివిధ దినపత్రికలలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి ద్వారా సమగ్ర విచారణ కు కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు డబ్బులు డిమాండ్ చేసినా, లంచం తీసుకున్నా, నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అలాంటి వారిని విధుల నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న విషజ్వరాలు.

### పారిశుధ్యం పై దృష్టి పెట్టండి.

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి బీజేపీ వినతిపత్రం సమర్పణ.



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాలో విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో జ్వర బాధితులు ఆస్పత్రులకు తరలించబడుతుండగా, గత పది రోజులలోనే 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం జిల్లావాసుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విజయభాయ్ కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన జిల్లాలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ, భారీ వర్షాల ప్రభావంతో గ్రామాలు, పట్టణాల్లో మురుగు నీరు పేరుకుపోయి పారిశుద్ధ సమస్యలు అధికమయ్యాయని, దోమల ఉద్భతి పెరగడంతో ప్రజలు విషజ్వరాలు, వైరల్ జ్వరాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో కేసులు నమోదు కావడం, పలువురి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ పనులను అత్యవసరంగా చేపట్టడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , మండల ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా ప్రజలకు సేవలు అందించాలనీ, మందులు మరియు రక్తపరీక్షా సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గత పది రోజుల వర్షాల కారణంగా జిల్లా అంతటా జలమునిగిన వాతావరణం ఏర్పడిందని, దాని ప్రభావం ఆరోగ్యరంగంపై తీవ్రంగా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పరిస్థితిని గమనించి కఠిన చర్యలు తీసుకుంటే మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఆందోళనలో ఉన్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయభాయ్ ఆధ్వర్యంలో తగిన చర్యలు త్వరితగతిన ప్రారంభమవుతాయని, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అధికారులు కృషి చేస్తారనే నమ్మకం ఉందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిజెపి నాయకులు గంటేల విద్యాసాగర్, అల్లిక అంజయ్య, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ ఆడిట్ నిర్వహించిన ఆలయంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం.....



**అక్షర కలం/ ప్రతినిధి :**

స్వామివారి అన్నప్రసాదాల నాణ్యత, భక్తులకు కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలు, సంతృప్తికరమైన దర్శన ఏర్పాట్లు, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పారదర్శక పరిపాలన వంటి అంశాలలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించడమే కాకుండా, సమగ్ర నిర్వహణలోనూ ఈ ఆలయం ఆదర్శంగా నిలిచింది. ఈ కృషికి గుర్తింపుగా ఆలయానికి మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు 22000 మొదలైనవి) మరియు గుడ్ గవర్నెన్స్ సర్టిఫికేషన్లు లభించడం గర్వకారణం. ఇలాంటి విశిష్టతను సాధించినందుకు ఆలయ అధికారులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు. తెలిపారు.



# ఉద్యాన ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాల బలోపేతానికి చర్యలు

### తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, అక్షర కలం/ ప్రతినిధి :**

తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిద్దిపేట జిల్లా ములుగులో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డితో కలిసి 19 ఆగస్టు 2025న శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో సెంట్రల్ డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి,



ఐ.ఎ.ఎస్., వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం. రఘునందన్ రావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ బోర్డు సభ్యురాలు శ్రీమతి భవానీ రెడ్డి, వర్సిటీ ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉద్యాన పంటలకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యం ఉందని అన్నారు. ఉద్యాన ఉత్పత్తులలో స్వయం సమృద్ధిని సాధించడానికి విశ్వవిద్యాలయం అధునాతన పరిశోధనలపై దృష్టి పెట్టాలని, తద్వారా ఇతర రాష్ట్రాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆయన చెప్పారు. రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి, ఉద్యాన ఆధారిత వ్యాపారాత్మక ధోరణి పెంపొందించడానికి ఉద్యాన ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. రైతుల పొలాలను క్రమం తప్పకుండా సందర్శించడం, నైపుణ్యాల పెంపొందింపుపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు తరగతి గదుల నాలుగు గోడలకే పరిమితం కాకూడదని, బలమైన విషయ పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉద్యాన సాంకేతిక పద్ధతుల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యాన గ్రాడ్యుయేట్ల కు విభిన్న పరిశ్రమలలో విస్తృత కెరీర్ అవకాశాలు ఉన్నాయని మంత్రి నొక్కి చెప్పారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అతిథులను స్వాగతించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ, విద్యార్థుల పరిశోధనా పనులను రైతుల రంగాలలో ఆచరణాత్మకంగా అమలు చేయాలని, రైతులను ఒప్పించి వారికి ప్రయోజనం చేకూర్చాలని నొక్కి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ (ఎపిసి) ఎం. రఘునందన్ రావు మాట్లాడుతూ విభిన్న నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రాముఖ్యతను హైలైట్ హైలెట్ చేయడంతో పాటు, అనేక ప్రైవేట్ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఇప్పుడు ఉద్యాన రంగంపై దృష్టి సారించినందున విద్యార్థులు విస్తృత అవకాశాలను అన్వేషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందాలని, రైతులతో చురుకుగా సంభాషించాలని, సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని, అదే సమయంలో రైతుల నుండి ఆచరణాత్మక జ్ఞానాన్ని నేర్చుకోవాలని నొక్కి చెప్పారు. ఉద్యానవన రంగాన్ని బలోపేతం చేయడం భవిష్యత్తుకు చాలా ముఖ్యమైనదని, ఎందుకంటే ఇది రాష్ట్ర, జాతీయ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి అత్యంత ముఖ్యమైన మార్గాలలో ఒకటి అని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమంలో రిజిస్టర్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



# ఢిల్లీ.. జంతర్ మంతర్ లో నిరసనలకు హాజరై మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని.. అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై.. మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో.. ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ఎంపీలు పాల్గొన్నారు.

# న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

**చోరీ కేసులు ఛేదించేందుకు ప్రతేక పోలీస్ బృందాలు...**

**గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు**

**రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు, పలు కేసుల్లో 11 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం**

**టౌన్ ఏసీపీ రమణమూర్తి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# గౌతమి ఘాట్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ - డే

**అక్షర కలం /భద్రాచలం**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని గోదావరి కరకట్ట వద్ద గౌతమీ ఘాట్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడుజోసెఫ్ నిసెఫోర్ నీప్సే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ఫోటోగ్రఫీ లో ఉన్న సమస్యలపై సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కార్డులు మంజూరు చేయాలని కోరారు.



# తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నేషనల్ యూనిటీ అవార్డు ప్రధానం.

**అక్షర కలం /ప్రతినిధి**

అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలు పురస్కరించుకొని తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో గౌరవ తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , పబ్లిక్ న్యూస్ 24/7 చానల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ కోరే యాదగిరి గారి చేతులమీదుగా సోషల్ వర్కర్, చైల్డ్ వెల్ఫేర్(మేజిస్ట్రేట్) నల్గొండ, అయినటువంటి ఈద భాస్కర్ గారిని నేషనల్ యూనిటి అవార్డు తో సత్కరించటం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి సమాజ మార్పు కోసం శ్రమించటం తో పాటుగా ప్రస్తుతం మన దేశ సంపద అయినటువంటి బాలల సంక్షేమం కోసం గత 5 సంవత్సరాల నుండి నిరంతరం శ్రమిస్తున్న మన భాస్కర్ ను అవార్డు ద్వార సత్కరించటం సంతోషకరమని ఇట్టి జాతీయ ఐక్యత అవార్డును ఒక బాధ్యత గా గుర్తించి జాతీయ సంపద అయినటువంటి బాలలను,వారి సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ చైర్మన్ డాఎఎ రాజ్ నారాయణ ముదిరాజ్, రామగుండం ఎంఎల్ఏ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,%మీజ% బొగ్గవరపు దయానంద గుప్తా, విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, %చీ% శివ కుమాం పరమేశ్వర్ రావు పాల్గొన్నారు.




# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి....

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను ఫైనల్ చేయాలి**

**ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**ఇందిరా మహిళా డైయిరీపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**





పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా, భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. పాడి పశువుల పంపిణీతో పాటు అవసరం, అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చా. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్ధిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు. రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని, వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు..... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**నిర్దేశించిన మద్దతు ధరకు**

**రైతులు పంటను విక్రయించాలి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025–26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5–30.5) రూ. 8110, మధ్య రకం (24.5– 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వెలుగు శంకర్......



**అక్షర కలం /ప్రతినిధి :**

తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లారం గ్రామానికి చెందిన వెలుగు శంకర్ నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి రాములు ప్రధాన కార్యదర్శి గోపాల్ తెలిపారు ఆదివారం సంఘ కార్యాలయంలో శంకరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి నీటి మట్టం

**మంగపేట, ఆగస్టు 19 ( అక్షర కలం ) :**

గత రెండు రోజుల నుండి గోదావరి నీటి మట్టం క్రమేపీ పెరుగుతుంది. ఆదివారం నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు గోదావరి ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటితో మంగళవారం గోదావరి మరింత పెరిగింది. బిల్ట్ ఇంటెక్వెల్ వద్ద, మంగపేట పుష్కరఘాట్ వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుకుంటూ ప్రవహిస్తుంది.



# చిట్యాలలో ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం

లూయిస్ డాగ్యురే సేవలు ప్రపంచానికి చిరస్మరణీయం



చిట్యాల / అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ పరిధిలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం కనకదుర్గ సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిట్యాల మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా కనిపెట్టిన లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీళ్ళ బయన్న మాట్లాడుతూ లూయిస్ డాగ్యురే కనుగొన్న డాగ్యురోటైప్, వాణిజ్యపరంగా ఆచరణీయమైన మొదటి ఫోటోగ్రాఫిక్ ప్రక్రియ అని, ఈ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని ప్రపంచానికి ఉచితంగా ఆగస్టు 19, 1839 తేదీన ఫ్రెంచ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ సహాయ కార్యదర్శిరాలు ఏళ్ల మాధవిలి, జిల్లా ప్రచార కార్యదర్శి ముప్పా సుఖేందర్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఆనంద్, మండల అధ్యక్షుడు దేవన బోయిన సైదులు యాదవ్ ప్రధాన కార్యదర్శి కూరాకుల , సుధీర్ ,కోశాధికారి చొప్పరి లింగస్వామి , కుటుంబ భరోసా ఇంచార్జ్ సిలువేరు కృష్ణ, గాలి యాదగిరి ,ఎద్దు శేఖర్, ఏనుగు రవీందర్ రెడ్డి, గంజి వేణు, జటంగి శేఖర్, మునగాల శ్రీకాం త్, అవిశెట్టి మల్లేష్, బంగారం పంగరెక్క ప్రణయ్, చిరబోయిన రమేష్ పాల్గొన్నారు.

# అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







అక్షర కలం /ప్రతినిధి

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీచేశారు .ఇప్పటివరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్ ,ఆన్లైన్ లో పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని ,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు.ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు.యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

# మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాలి





## జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్

అక్షర కలం /ప్రతినిధి

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు.ఇటీవలి కాలంలో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్తులో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు . ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కల పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందని, కార్యాలయ ఆవరణ మొత్తం పూలు ,పండ్లను ఇచ్చే మొక్కలని నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు.సామాజిక కార్యకర్త సురేష్ గుప్త ఉన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర కలం /ప్రతినిధి

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు .గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను గమనించారు.వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు.ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు,మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా? రక్తం నమూనాలు తీసుకున్నారా? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తిరుమలనాథ స్వామి దేవాలయ భూములను రక్షించాలని కలెక్టర్ కు వినతి

చిట్యాల /అక్షర కలం ( ప్రతినిధి )

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఉన్న శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూమి సుమారు 102 ఎకరాల భూమిని రక్షించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి పెద్ద కాపర్తి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ భూముల నుండి కొమ్మాయిగూడెం గ్రామం , రామన్నపేట లో ఏర్పాటు చేయనున్న కాలుష్య పరిశ్రమ కు వెంచర్ల నిర్మాణానికి దేవాదాయ భూముల నుండి 100 ఫీట్ల వెడల్పుతో సుమారు 5 కిలోమీటర్ల మేర 65 జాతీయ రహదారి వరకు దేవాలయ భూమి నుండి రోడ్డు పనులు జరుగుతున్నాయని దీనిపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న స్పందించకపోవడం వల్ల గ్రామస్తులు అందరూ కలిసి నిర్మాణ పనులను అడ్డుకున్న యధావిధిగా నిర్మాణ పనులు చేస్తున్నారని, జాతీయ రహదారి పైన దేవాదాయ భూమినీ ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణ పనులను వేగవంతంగా చేస్తున్నారని వినతిపత్రంలో వివరించారు. ఈ విషయంపై విచారణ జరిపి దేవాలయ భూములను కాపాడాలని గ్రామ ప్రజలు కలెక్టర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955